క్లుప్తంగా

పరీక్ష సామగ్రి అందజేత



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదోతరగతి విద్యార్థులకు లీడ్ లైబ్రరీ ఫౌండర్ కాసుల రవికుమార్ పరీక్ష సామగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ జ్యోతి, ఐఐటీ ఖరగ్పూర్ డైరెక్టర్ పెద్ది హరీష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

చెక్కుల పంపిణీ



రాయపర్తి : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని కొత్తూరు, మహబూబ్‌నగర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నర్సింహానాయక్, ఆకుల సురేందర్‌రావు, పూస మధు, సర్పంచ్, ఎంపీటీసీలు కందికట్ల స్వామి, హేమలత, రవీందర్‌రెడ్డి, కందికట్ల రాధమ్మ, రాజయ్య, గోవర్ధన్‌రెడ్డి, బద్దం రంగారెడ్డి పాల్గొన్నారు.

సిబ్బందికి అందని జీతాలు

చెన్నారావుపేట : జీతాలు లేక జీపీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం సంఘం జిల్లా కార్యదర్శి అబ్బదిసి అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు రాక కుటుంబ పోషణ కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేరే పనులు చేసుకుందామంటే పనిలో నుంచి తీసేస్తారని భయమేస్తోందన్నారు. అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని అన్నారు. జీపీ కార్మికులకు వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

డీజే సౌండ్స్ నిషేధం



దుగ్గొండి : కొమ్మాల జాతర సందర్భంగా రాజకీయ ప్రభల ఎదుట డీజే సౌండ్స్‌కు అనుమతి లేదని ఎవరైనా డీజేలు పెడితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు సీజ్ చేస్తామని ఎస్సై నవీన్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం డీజే యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. డీజే సౌండ్ వల్ల శబ్ద కాలుష్యం ఏర్పడడంతో పాటు గుండె జబ్బులు ఉన్నవారు ప్రమాదాలకు లోనయ్యే అవకాశం ఉందన్నారు. నిబంధనలు అతిక్రమించ వద్దని డీజేల యజమానులకు సూచించారు.

జాతీయ సైన్స్ దినోత్సవం



చెన్నారావుపేట : పాఠశాల స్థాయిలోనే నూతన ఆవిష్కరణలకు అంకురార్పణ చేయాలని హెచ్‌ఎం ఫ్లోరెన్స్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ విభాగంలో క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, రంగోళి పోటీలు నిర్వహించారు. పలు రకాల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. సైన్స్ కార్యక్రమాల సమన్వయ కర్త జె.ఉమారాణి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీరావు, మాధవి, సుందర్, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, మమత, రవికుమార్, మాధవి, మురళి, రవీందర్‌రావు, కృష్ణ, మోహన్‌రావు, ఇందిర ఉన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ఖానాపురం : ఎరువుల విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు ఖానాపురంతో పాటు పలు గ్రామాల్లో ఎరువుల షాపులను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియాను అధిక ధరలకు విక్రయించొద్దని, ఎలాంటి లింకులు పెట్టకూడదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

రేపు మంత్రి కేటీఆర్ పర్యటన

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని ఏనుగల్ గ్రామానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రేపు రానున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేష్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న క్యాంప్ స్క్రీనింగ్ టెస్టులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలు సాధికారత సాధించాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



వర్ధన్నపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

వర్ధన్నపేట : మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని లక్ష్మి గార్డెన్‌లో గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గంలోని మహిళ ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల మహిళా అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆడపిల్లలు, మహిళలు ఏ రంగంలోను వివక్షకు గురికాకూడదన్నారు. ఇవే కాకుండా గట్టుమల్లు ట్రస్టు ద్వారా కూడా మహిళలకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మున్సిపాలిటీ చైర్మన్ ఆంగోత్ అరుణ, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, వివిధ గ్రామాలకు చెందిన మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముందస్తు వేడుకలు

రుద్రమదేవీ సెల్ఫ్ డిఫెన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పుస్కోస్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుడు కృష్ణ మాట్లాడుతూ.. జననం నువ్వే, సృష్టివి నీవే, కర్తవు నీవే, జగమంతా నీవే.. ఓ మహిళ అంటూ మహిళల గొప్పతనాన్ని ఉపన్యసించారు. ఫౌండర్ లక్ష్మిరవి ఆదేశానుసారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెపు రాజేంద్రం ప్రిన్సిపాల్ డైసీ, కరస్పాండెంట్ సిస్టర్ మేరి ఆంటోనీ, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మహిళలపై అఘాయిత్యాలను నివారించాలి

మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా నివారించాలని వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా అధ్యాపకులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.సమత, బి.కవిత, మాలతీ లత, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, సంధ్య, శ్వేత, సుధారాణి, జ్యోష్ణ దేవి, కృష్ణ, జలాలుద్దీన్, దాసు, బాల కొమురయ్య, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

చెన్నారావుపేట : మండలంలోని సూర్యపేట తండా అంగన్‌వాడీ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల మొదటి మహిళ ఎంపీపీ ధరావత్ అమ్మిని అంగన్‌వాడీ టీచర్ సునీత సన్మానించారు. అలాగే వృద్ధ మహిళలు పత్తి, లక్ష్మీలను సన్మానించి బహుమతులు అందించారు.

మహిళా ప్రజాప్రతినిధులకు సత్కారం

నల్లబెల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని నారక్కపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులను సోమవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ వక్కల మల్లక్క, ఎంపీటీసీ ఒదేల విజయ, వార్డు సభ్యులు కేత, శారద, సుగుణ, బొడిగె కృష్ణవేణి, వీఓ అధ్యక్షురాలు కదిరిక సంధ్య, బానోత్ సుగుణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ ఝాన్సీరాణి, శ్యామల దేవిలను అంగన్‌వాడీ టీచర్స్ ఘనంగా సత్కారించారు. అంగన్‌వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, రమాదేవి, శారద, ఊర్మిల, ఆయాలు పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు సన్మానం

గీసుకొండ : మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేసే 50 మంది మహిళా టీచర్లను పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ బీమగాని సౌజన్య, ఎంపీడీఓ వీరేశం, ఎంఈఓ సత్యనారాయణ, హెచ్‌ఎంలు జ్యోత్స్న ప్రభ, అనిత, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు శంకర్‌రావు, దయాకర్, మాలతి, పద్మజ, సుధాకర్, రాజేందర్, కరుణాకర్, వెంకన్న పాల్గొన్నారు.



నల్లబెల్లి: సత్కారం పొందిన ప్రజాప్రతినిధులు



వర్ధన్నపేట: సత్కారం అందుకున్న మహిళలు



గీసుకొండలో..



మహిళా అధ్యాపకులతో సహ అధ్యాపకులు

అన్నదాతల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- రైతులకు విద్యుత్ మోటార్ల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గంలోని రైతుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 250సబ్సిడీ మోటార్లను సోమవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అత్యుత్తమ నాణ్యత కలిగిన సీఆర్ఐ కంపెనీకి చెందిన మోటార్లను సబ్సిడీపై అందించి రైతు ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తున్నామన్నారు. వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా నిర్విరామ కృషికి ఫలితంగా సాధించిన ప్రగతికి పెరిగిన సాగు విస్తీర్ణమే కొలమానమని తెలిపారు. పాకాల, రంగాయ చెరువు ప్రాజెక్టు ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించి, లక్ష మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం చేపట్టి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నామన్నారు. రైతుల పక్షాన ఏనాడు ఆలోచన చేయని వ్యక్తులు నేడు ప్రభుత్వాన్ని విస్మరించడం ఎన్నికల స్టంట్ తప్ప మరొకటి లేదని తెలిపారు. త్వరలోనే ప్రత్యేక పైలెట్ ప్రాజెక్టు కింద పీవీసీ పైపుల సబ్సిడీ పథకం నర్సంపేట నియోజకవర్గంలో తీసుకువస్తామన్నారు. నియోజకవర్గంలో వ్యవసాయానికి ఎలాంటి ఢోకా లేకుండా ప్రణాళికబద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, అధికారుల సహకారంతో అనేక పథకాల రూపకల్పనతో ముందుకు పోతున్నామన్నారు. నాణ్యమైన 24గంటల విద్యుత్ అందించే క్రమాన్ని ప్రశంసించకపోగా కొద్ది సేపు అంతరాయం కలిగిన సాకుగా చూపించి విమర్శలు చేయడం తగదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయకపోవడం, రైతు వ్యతిరేక చట్టాలతో ఇబ్బందులకు గురి చేసి, రాష్ట్రానికి రావాల్సిన నిధులను తొక్కిపెట్టడం లాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధిహామీ పథకం నిర్వీర్యం'



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖానాపురం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.30వేల కోట్లను తగ్గించిందన్నారు. ఉపాధిహామీ పథకంలో కుటుంబం మొత్తం పనులకు వెళ్లినా కూలీ డబ్బులు సరిపోవడంలేదన్నారు. తక్కువ నిధుల కేటాయింపుతో పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించడంలేదన్నారు. గతంలో జీపీ తీర్మానంతో 75 శాతం పనులకు అవకాశం ఉండేదని, ప్రస్తుతం జీపీ తీర్మానాలు అవసరం లేకుండా చేసిందన్నారు. కేవలం 20 రకాల పనులకు కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే చేయాలని సర్క్యులర్ తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఈనెల 9 నుంచి 15 వరకు 2లక్షల మందితో చేపట్టే ఉత్తరాల కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, నాయకులు నాగార్జున్‌రెడ్డి, సదర్‌లాల్, బాలు, వేణుకృష్ణ, కొమ్మాలు, శైలజ, సునీత, అశోక్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

వర్ధన్నపేట : బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. సోమవారం మండలంలోని నల్లబెల్లి, కాశగూడెంలలో పలు అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా హాజరైన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్లబెల్లి గ్రామంలో ఖబరస్తాన్‌కు ప్రహరీ నిర్మాణ పనులు, కాశగూడెంలో రూ.15 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణం, రూ.20 లక్షలతో నూతన వరద కాల్వ, కల్వర్టు పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, సర్పంచ్ ముత్యం దేవేంద్ర సంపత్, షేక్ సఫియ, ఎంపీటీసీ దుగ్యాల జ్యోతి, ఉప సర్పంచ్ యాకుబ్, వేమన చారి, ఎండీ అబుబాకర్, హకీం పాషా, దేవేందర్ రావు, బురికి గోపాల్, తాటికాయల సురేష్, పటాన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా కృషిచేయాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట : రానున్న ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషిచేయాలని కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత ములుగు జిల్లా ఇన్‌చార్జ్ బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు ఎర్ర అశోక్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు పట్టణంలోని వాసవీ కళ్యాణ మండపంలో నిర్వహించిన బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ వర్క్‌షాప్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వడ్డేపల్లి నర్సింహరాములు, నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కంభంపాటి ప్రతాప్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజనిభారతి, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, తక్కళ్లపల్లి రమాదేవి, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నర్సంపేట : దేశంలో పెట్రేగుతున్న ఫాసిస్టు ప్రమాదాన్ని ప్రజలకు వివరించడంలో భాగంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 10వ తేదీన వివిధ మేధావులను ఆహ్వానించి రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి చంద్రన్న పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలో సోమవారం రాష్ట్ర సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి, ప్రజల ఐక్యత, మతోన్మాద ఫాసిజం ప్రధాన అడ్డంకిగా మారిందన్నారు. లౌకిక వ్యవస్థకు మతోన్మాదం ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిర్ర సూరి, మాడ అశోక్, అడ్డూరి రాజు, కోడెం సారంగం, కందిక రమేష్, సారపు ఎల్లన్న, చొప్పరి నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు హోలీ సంబురాలు



పాకాల మహిళా బ్యాంకులో హోలీ సంబురాలు



దుగ్గొండి: మందపల్లి ప్రాథమిక పాఠశాలలో ..

నర్సంపేట : పట్టణంలోని అక్షరద స్కూల్, బిట్స్ స్కూల్, మాంటిస్సోరి హైస్కూల్‌లో సోమవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగులు చల్లుకొని ఆనంద డోలికల్లో తేలియాడారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, సీఏఓ సురేష్, మాంటిస్సోరి హైస్కూల్ చైర్మన్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, డైరెక్టర్ ఎర్ర ఊర్మిళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పాకాల మహిళా బ్యాంకులో అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి అధ్యక్షతన హోలీ సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి పద్మ, చిలువేరు రజనిభారతి, వాసం కరుణ, తక్కళ్లపల్లి ఉమా, గొర్రె రాధ, పాలడుగుల అనిత, శ్రీదేవి, కీసరి విజయ, మాధవి, బ్యాంకు సభ్యులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని మందపల్లి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు ముందస్తు హోలీ వేడుకలు నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రామ్మూర్తి, ఉపాధ్యాయులు నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో హోలీ వేడుకలు

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్‌లో సోమవారం ముందస్తు హోలీ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగులు పూసుకొని సంబరాలు చేసుకున్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



నర్సంపేట రూరల్: కమ్మపల్లి పాఠశాలలో..



దుగ్గొండి: నాచినపల్లి పాఠశాలలో..



చెన్నారావుపేట: ఖాధర్‌పేటలో..



రాయపర్తి: పెర్కవేడు ప్రభుత్వ పాఠశాలలో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని కమ్మపల్లి జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులు పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా సాత్విక, డీఈఓగా సంజయ్, ఎంఈఓగా సిద్దు, పీఈటీగా రాజేష్, అటెండర్‌గా మణికంఠ, ఉపాధ్యాయులు గడ్డం అమూల్య, తేజస్విని, గీతిక, శివాణి, స్ఫూర్తి, రేణుక, రిషి, నాగరాజు, అఖిల్, పార్దు వ్యవహరించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు మనోహర్, సారంగపాణి, గణేష్, వాణి, జ్యోతి, అరుణ, జగన్, మోహన్, వెంకన్న, మురళీధర్ ఉన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం, ఖాధర్‌పేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులై బోధించిన తీరు ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.కార్యక్రమాలలో సర్పంచ్ తప్పెట రమేష్, హెచ్‌ఎంలు లడె రవీందర్, పడిదం కట్టస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు హెచ్‌ఎం గారె కృష్ణమూర్తి తెలిపారు. ప్రధానోపాధ్యాయుడిగా ఎం.సుధీర్, డీఈఓగా బి.రాధిక, ఎంఈఓగా బి.రవీందర్, ఉపాధ్యాయులుగా కె.అఖిల్, పి.బన్ని తదితరులు వ్యవహరించారు. ఉపాధ్యాయులు సమ్మయ్య, శ్యాంసుందర్, గోవర్ధన్, కుమారస్వామి, రమేష్, రాధా, మహేశ్వర్, అన్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడిగా ఇనుగాల సూరజ్‌పాల్, ఎంఈఓగా సాత్విక్ వ్యవహరించారు. కార్యమంలో హెచ్‌ఎం దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాధవి, సుమలత, సుధీర్‌కుమార్, కరంచంద్, వెంకట్రావ్, కమలాదేవి, సంధ్యారాణి, నాగరాజు, అనురాధ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బాధ్యతల స్వీకరణ

సంగెం : సంగెం నూతన ఎస్సైగా భరత్ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన భరత్‌ను ఏఎస్సై సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలబొకేను అందించి పోలీసు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి

వర్ధన్నపేట : తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ మేదరి సంఘం నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం మండల అధ్యక్షుడు దీకొండ ఉపేందర్, బొమ్మిడి సోమయ్య, వీరస్వామి, బొమ్మిడి రవి, లక్ష్మయ్య, సోమయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వరుడు

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వరాలయంలోని సిద్దేశ్వరుడు ఫాల్గుణ మాసం చతుర్దశిని పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక అలంకరించి పూజలు నిర్వహించారు.

దర్గాలో అధిక వసూళ్లను అరికట్టాలి

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని అన్నారం యాకుబ్ షావలి దర్గాలో అధిక వసూళ్లను అరికట్టాలని సర్పంచ్‌లు, గ్రామస్తులు, అన్ని కులాల ప్రముఖులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అన్నారం షరీఫ్, పెద్దతండా, దూపతండా, గ్రామస్తులు, ప్రముఖ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎం.బాబు, బి.యాకయ్య, దయాకర్, భీక్యానాయక్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్‌కు స్వల్పగాయాలు

దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం జీపీ ట్రాక్టర్ ఉదయం వీధులలోని చెత్త సేకరించిన అనంతరం డంపింగ్‌యార్డులో డంప్ చేసి తిరిగి వస్తుండగా బోల్తా పడింది. ఇంజన్, ట్రాలీ రెండు బోల్తా పడగా డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం

సంగెం : మండలంలోని తిమ్మాపూర్‌లో పోచమ్మ తల్లి, అభయాంజనేయస్వామి, నవగ్రహ, సుబ్రహమణ్యేశ్వరస్వామి దేవతల యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ శుక్రవారం వరకు ప్రతిరోజు దేవతా పూజలు చేస్తారని వివరించారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ఖానాపురం : మండలంలోని కొత్తూరు, అశోక్‌నగర్ గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను సోమవారం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ప్రారంభించి, మాట్లాడారు.

పేదల హక్కుల కోసం ఎర్రజెండా పోరాటం

చెన్నారావుపేట : పేదల హక్కుల కోసం ఎర్రజెండా పోరాటాలు చేస్తోందని సీపీఐయం జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగగిరి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెలను సోమవారం సందర్శించారు.

కట్ర్యాలలో చోరీ

వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాల గ్రామంలో ఇంటి తాళం పగులగొట్టి బీరువా తెరిచి రెండు తులాల బంగారం, 55 తులాల వెండి వస్తువులు దొంగతనం చేసినట్లు ఎస్సై రామారావు తెలిపారు. సోమవారం ఉదయం రాగి కృష్ణమూర్తి, నీరజ తమ విధులు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి రాగా వస్తువులు చిందరవందర పడేసి ఉన్నాయని తెలిపారు. దీంతో డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందగా ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ సదన్‌కుమార్, ఎస్సై రామారావు క్లూస్ టీంతో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో దొంగతనానికి పాల్పడి ఉంటారని కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేటినుంచి లక్ష్మీనర్సింహస్వామి జాతర

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం ఊరబోడు గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి-ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ జాతర, నక్కలగుట్ట నర్సింహస్వామి జాతర నేడు మంగళవారం నుంచి వైభవంగా ప్రారంభం కానుంది. అర్చకులు శివకృష్ణ మాట్లాడుతూ.. హోలీ పర్వదినం సందర్భంగా జాతర వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. బండ్లు తిరుగుట, భక్తులు ప్రతి రోజు పూజలు చేసుకునే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సర్పంచ్ వెల్తై సుజాత, సారంగం, ఉప సర్పంచ్ నర్సింహరాములు, ఎంపీటీసీ మహేందర్, నక్కలగుట్ట సర్పంచ్ బానోతు శారద గణేష్ కోరారు. భక్తుల సౌకర్యార్థం విద్యుత్, తాగునీరుతో పాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.